News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :182 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 19, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## రాహుల్ గాంధీ, ఖర్గేలకు కేటీఆర్ లేఖాస్త్రం



- రైతు రుణమాఫీపై కాంగ్రెస్ సర్కారు ద్రోహం చేసిందన్న కేటీఆర్
- లబ్ధిదారుల సంఖ్యలో భారీగా కోత పెట్టిందని ఆరోపణ
- రూ.2 లక్షల రుణమాఫీ హామీపై మడమతిప్పారని విమర్శలు

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ అంశంలో రైతుల పట్ల నమ్మకద్రోహానికి పాల్పడిందంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు లేఖాస్త్రం సంధించారు. తెలంగాణలోని లక్షలాది మంది రైతుల తరఫున ఈ లేఖ రాస్తున్నానని, రుణ మాఫీ చేస్తామన్న హామీ విషయంలో

వివరాలు 2లో..



## హైదరాబాద్ అభివృద్ధిలో

# రాజుల పాత్ర కీలకం

**పేద క్షత్రియుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తాం**

**క్షత్రియ సమితి అభినందన సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**క్షత్రియ భవన్‌కు స్థలం కేటాయిస్తామని వెల్లడి**

జంట నగరాలతో పాటు సైబరాబాద్ నిర్మాణంలో రాజుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నాలుగో నగరాన్ని నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిందని, అందులో పెట్టుబడులు పెట్టేవారిని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని తెలిపారు. క్షత్రియ భవన్‌కు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన క్షత్రియ సమితి అభినందన సభలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేరుకే రాజులు తప్ప అందులో అనేక మంది పేదలున్నారని, వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని భరోసా ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటులో ఫార్మా, వైద్యం, విద్య, మీడియా రంగాలను రాజులే ప్రారంభించారన్నారు. "సినీరంగంలో కృష్ణంరాజు పేరు ప్రస్తావించకుండా ఉండలేరు. ఆయన నాకు అత్యంత సన్నిహితులు. ఆయన తర్వాతి తరంలో దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ..

వివరాలు 2లో..

## రుణమాఫీ అమలులో 31 సాంకేతిక సమస్యలు



**ప్రభుత్వానికి నివేదించిన వ్యవసాయశాఖ పరిష్కారాల సూచన**

రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ పథకం అమలులో 31 సాంకేతిక సమస్యలను రాష్ట్ర వ్యవసాయశాఖ గుర్తించింది. వాటికి కారణాలను తెలియజేస్తూ, పరిష్కారాలను సూచిస్తూ ప్రభుత్వానికి ఆదివారం నివేదిక పంపించింది. పరిష్కారాల్లో కొన్ని ప్రభుత్వ పరిధిలో, మరికొన్ని బ్యాంకుల పరిధిలో ఉన్నట్లు పేర్కొంది. రుణమాఫీ కాని రైతులకు 31 సాంకేతిక కారణాల జాబితాను అందించి, అందులో వారికి సంబంధించిన సమస్యను, దానికి పరిష్కారాన్ని తెలియజేయాలని కోరింది.

**కొన్ని సమస్యలు.. పరిష్కారాలు**

ఖాతాదారు ఆధార్ నంబర్‌తో యాప్‌లో తనిఖీ చేసినప్పుడు 'టు బి ప్రాసెస్‌డ్' అని వస్తే మొదటి, రెండో విడతలో రుణమాఫీ కానట్లుగా భావించాలి. మూడో విడతలో మాఫీకి అర్హత ఉందా, లేదా అన్నది పరిశీలించాలి.

'ఇన్‌వ్యాలిడ్ ఆధార్ నంబర్' అని వస్తే సరైన ఆధార్ నంబర్‌ను నమోదు చేసేలా బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలి.

'నో డేటా ఫౌండ్' అని వస్తే రుణమాఫీకి ప్రభుత్వం

వివరాలు 2లో..

## కోల్ కతా హత్యాచార ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు




- కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజి ఆసుపత్రిలో దారుణం
- జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య
- ఈ ఘటనపై విచారణ రేపు విచారణ జరపనున్న సీజేఐ ధర్మాసనం

వివరాలు 2లో..

## డాక్టర్లు నిరసన తెలపడం సబబే... కానీ డ్యూటీకి ప్రాధాన్యత ఇవ్వాలి

- కోల్ కతా హత్యాచార ఘటనను ఖండించిన మంత్రి పొన్నం
- సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన అని వెల్లడి
- నిందితులకు కఠిన శిక్ష పడాలని వ్యాఖ్యలు
- డాక్టర్లు ఓపీ సేవలు, ఎమర్జెన్సీ సేవలకు హాజరుకావాలని విజ్ఞప్తి

కోల్ కతాలో ఓ జూనియర్ డాక్టర్ పై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలను రగిల్చింది. దేశవ్యాప్తంగా వైద్యులు, జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది

వివరాలు 2లో..



## జార్ఖండ్ రాజకీయాల్లో ట్విస్ట్ ..బీజేపీలోకి మాజీ సీఎం చంపై సోరెన్



అసెంబ్లీ ఎన్నికల వేళ జార?ండ్ రాజ కీయాల్లో ట్విస్ట్ నెలకొంది. ఆరాష్ట్ర మాజీ సీఎం, జేఎంఎం ఎమ్మెల్యే చంపై సోరెన్ బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. అక్కడ కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా సమక్షంలో ఆయనతో పాటు మరో ముగ్గురు ఎమ్మె ల్యేలు కూడా కాషాయ తీర్థం పుచ్చుకోను న్నట్లు సమాచారం.

వివరాలు 2లో..



## పత్రాలు కాల్చేస్తే.. అక్రమాలు బూడిదవుతాయా?

**పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారంలో లొసుగులెన్నో**

**అర్హులకు అందాల్సిన సొమ్ము.. వైకాపా నేతల నిర్వాకంతో పక్కదారి**

**ధవళేశ్వరంలో దస్త్రాల కాల్చివేతతో కదలనున్న డొంక**

పోలవరం ప్రాజెక్టు కోసం దశాబ్దాలుగా సాగుచేస్తున్న భూములను రైతులు వదులుకున్నారు. గిరిజనులు ఊళ్లు, ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. మరోవైపు పర్సంటు.. అర పర్సంటు అంటూ గత అయిదేళ్లు వైకాపా సర్కారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని అగమ్యగోచరంగా మారిస్తే.. ఆ పార్టీ నాయకులు భూ పరిహారాన్ని అందినకాడికి దోచుకున్నారు. అక్రమాలకు కొందరు

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో

# పాపన్న గౌడ్ విగ్రహం

### ప్లేస్,ప్లాన్ రెడీ చేస్తున్నం

- ఆయన జీవితం మనందరికీ ఆదర్శం
- సర్వాయి పాపన్న సొంత గ్రామాభివృద్ధికి
- రూ 4.70 కోట్లు మంజూరు
- ఖిలాశ పూర్ను టూరిజం స్పాట్గా మారుస్తం
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్లు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ధీరత్వానికి ప్రతీక
- పాపన్న ఆశయాలను ప్రజాప్రభుత్వం



హైదరాబాద్లో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తామని.. ప్లేస్ చూసి ప్లాన్ రెడీ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ కు సూచించారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సొంత గ్రామం సర్వాయిపేట గ్రామ అభివృద్ధికి రాష్ట్ర టూరిజం శాఖ నుంచి మొదటి దశ లో 4.70 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మె ల్యే ప్రేమ్ సాగర్ రావు, మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం, పలువురు కార్పొరేషన్ చైర్మన్ లు అటెండ్ అయ్యారు. ఈసందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ 'రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల రెసిడెన్షియల్ క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నం.

వివరాలు 2లో..

## కమలా హారిస్ కంటే నేనే అందంగా ఉంట



డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ భయంకరంగా నవ్వుతుందని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆమె కంటే తానే చూడడానికి మంచిగా కనిపిస్తున్నానని తెలిపారు. పెన్సిల్వేనియాలోని విల్కెస్బారేలో జరిగిన ఎన్ని కల ప్రచార ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ కమలా హారిసైపై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. 'కమలా నోరు మూసుకుని తిరుగుతోంది. ఆమె నవ్వాలని నేను కూడా

వివరాలు 2లో..

# రుణమాఫీ అమలులో 31 సాంకేతిక సమస్యలు

- మొదటి పేజి తరువాయి
ప్రామాణికంగా తీసుకున్న కాలం పరిధిలో రుణఖాతా లేదని భావించాలి.
ఆధార్, రుణఖాతాల్లో పేరు వేర్వేరుగా ఉంటే ఆధార్ నంబర్‌ను అప్‌లోడ్ చేసేందుకు బ్యాంకులకు ఇవ్వాలి.
కుటుంబ నిర్ధారణ(ఫ్యామిలీ గ్రూపింగ్)ను ఆధార్ ఆధారంగా బ్యాంకులు చేయాలి.
కుటుంబ సభ్యుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి అయినా, సర్వీస్ పెన్షనర్ అయినా ప్రభుత్వ జీవో ప్రకారం రుణమాఫీకి అర్హత లేదని చెప్పాలి.
పట్టాదార్ పాస్‌బుక్ లేదని వస్తే... భార్య/భర్త పేరిట మరో ఖాతా ఉందని తెలపాలి.
రేషన్ కార్డు లేకపోతే ఇతర అర్హతల ప్రాతిపదికన మంజూరుకు అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలి.
నగదు రైతు ఖాతాలో జమ కాకుండా తిరిగివచ్చినా, ఖాతా మూతపడినా అర్హుడైతే మరో ప్రత్యామ్నాయ పొదుపు ఖాతాలో నిధులు జమ చేయాలి.

వేర్వేరు వ్యక్తులకు ఒకే ఖాతా గుర్తింపు సంఖ్య (కస్టమర్ ఐడీ) ఉంటే బ్యాంకులో పరిశీలించాలి. రైతు 2021 కంటే ముందు మరణించినా, ఆ భూమి వారసులకు పంచి ఇచ్చినా అర్హులైన వారికి సాయం అందించాలి.

అసలు కన్నా వడ్డీ ఎక్కువగా ఉన్నా.. ఒకే కుటుంబంలో వేర్వేరు రైతులు ఉన్నా.. పాక్షికంగా రుణమాఫీ అయినా బ్యాంకులు పరిశీలించాలి.

ఓ కుటుంబంలో వేర్వేరు రుణాలు ఉన్నప్పటికీ.. అందులో ఒక్క సభ్యుడు ప్రభుత్వ ఉద్యోగి అయినా మాఫీ వర్తించదు.

ఒక రైతుకు ఒకటికి మించి రుణ ఖాతాలున్నా.. ఖాతాతో ఆధార్ లింక్ అయి లేకున్నా.. ఇలాంటి సమస్యలను బ్యాంకులు పరిశీలించి పరిష్కరించాలి.

# హైదరాబాద్ అభివృద్ధిలో రాజుల పాత్ర కీలకం

- మొదటి పేజి తరువాయి
ప్రస్తుతం హాలీవుడ్‌తో పోటీ పడేలా టాలీవుడ్ స్థాయిని పెంచిన ప్రభాస్... తదితరులంతా పట్టుదల, కృషికి నిదర్శనం. విధేయతకు మారుపేరుగా కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కర్ణాటక మంత్రి బోసురాజు నిలిచారు. అందుకే ఆ పార్టీల అధినేతలు వారికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. తెలంగాణ చట్టసభల్లో క్షత్రియుల ప్రాతినిధ్యం ఉండాలన్న ఆకాంక్ష నాకూ ఉంది. రాజకీయ చైతన్యం ఉండి, రాణించాలనే ఆసక్తి ఉన్నవారికి తొలుత పార్టీలో పదవులు ఇచ్చి, ఆ తర్వాత ఎన్నికల్లో అవకాశం కల్పిస్తానని పీసీసీ అధ్యక్షుడిగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా మాట ఇస్తున్నా" అని సీఎం పేర్కొన్నారు.

**అల్లూరి పేరు ప్రస్తావన గర్వకారణం**

హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియులది కీలక పాత్రని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రాష్ట్రం భౌగోళికంగా విడిపోయిందే తప్ప మానసికంగా కలిసే ఉందన్నారు. రేవంత్ ఓ పోరాటయోధుడని పేర్కొన్నారు. క్షత్రియ సేవా సమితిలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఉండాలని, ఈ సమితిని రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్రమోదీ.. అల్లూరి సీతారామరాజు పేరును ప్రస్తావించడం క్షత్రియులకు గర్వకారణమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజు పోరాటానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో మోదీ కృషి ఉందన్నారు. క్షత్రియులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని క్షత్రియ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరిచర్ల నాగరాజు కోరారు. కార్యక్రమంలో క్షత్రియ సేవా సమితి ఉపాధ్యక్షుడు రఘురామరాజు, ప్రధాన కార్యదర్శి నడిపల్లి నానిరాజు, కర్ణాటక చిన్న నీటిపారుదలశాఖ మంత్రి బోసురాజు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ కె.శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**క్షత్రియుల్లో పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలి**

పారిశ్రామికవేత్త అల్లూరి సీతారామరాజు మాట్లాడుతూ.. తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 4–5 లక్షల మంది క్షత్రియులు ఉన్నారని, వారిలో సగానికిపైగా నిరుపేదలని తెలిపారు. నిరుపేద క్షత్రియులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీకార్డులు ఇవ్వడంలేదని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం వారికి అండదండలు అందించాలని కోరారు. క్షత్రియ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తామన్నందుకు ధన్యవాదాలు చెబుతూ.. నిర్మాణ అనుమతులు సైతం ఇవ్వాలని కోరారు. దానిని క్షత్రియులకు ఒక గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కోఛైర్మన్‌గా శ్రీనిరాజును, ఐఏఎస్ అధికారి శ్రీనివాసరాజును సలహాదారుగా ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పత్రాలు కాల్చేస్తే.. అక్రమాలు బూడిదవుతాయా?

- మొదటి పేజి తరువాయి
అధికారులు తలూపడంతో నకిలీ భూ దస్త్రాలూ తెర మీదకు వచ్చాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో జరిగిన భూ బాగోతంపై బాధితులు, ప్రజాసంఘాలు గొంతు చించుకున్నా ఎవ్వరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అక్రమార్కుల్లో గుబులు రేగింది. ఈ నేపథ్యంలోనే పోలవరం భూ పరిహారం చెల్లింపుల్లో అక్రమాలను మసి చేసి.. మాయం చేయాలనుకున్నారా..? అంటే చాలామంది నుంచి అవుననే సమాధానం వస్తోంది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు భూసేకరణ–పరిపాలన కార్యాలయంలోని కీలక దస్త్రాలను గుట్టుగా కాల్చేసిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా రచ్చకెక్కటంతో ఐదేళ్ల అక్రమాలు మరోసారి చర్చకు వచ్చాయి. అల్లూరి జిల్లాలో పోలవరం ప్రాజెక్టు కింద వీఆర్‌పురం, కూనవరం, చింతూరు, ఎటపాక, దేవీపట్నం మండలాలున్నాయి. విలీన మండలాల్లో పునరావాస ప్రక్రియ ప్రారంభం కాలేదు. దేవీపట్నం మండలంలో 44 ముంపు గ్రామాల్లో గిరిజన, గిరిజనేతర కుటుంబాలు ఆరు వేల వరకు ఉన్నాయి. ఇందులో కొండమొదలు పంచాయతీలోని తాళూరు గ్రామంలో కొందరు గిరిజనులు మినహా మిగిలిన గ్రామాలన్నీ ఖాళీ అయ్యాయి. ఖాళీ చేసిన గ్రామాలకు సంబంధించి పరిహారం చెల్లింపుల్లో భారీ అవకతవకలు జరిగాయి. పోలవరం ప్రాజెక్టు భూసేకరణలో కొండ పోరంబోకు భూములకు అప్పట్లో నకిలీ డీ ఫాం పట్టాలు, దొంగ లబ్ధిదారులను సృష్టించి.. రూ. కోట్లలో పరిహారాన్ని పక్కదారి పట్టించారు. రెవెన్యూ, ప్రాజెక్టు భూసేకరణ అధికారులు రాజకీయానికి దాసోహమయ్యారు. దస్త్రాలను పరిశీలించకుండా వ్యవహారాన్ని నడిపించి, అర్హులకు అందాల్సిన పరిహారాన్నీ కాజేశారు. అప్పట్లో పోలవరం భూసేకరణ ప్రత్యేక అధికారి మురళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామోజీ, తహసీల్దారు వీర్రాజు, వీఆర్వో సత్తార్, ఆర్ఐ బాపిరాజు, సర్వేయర్, మరో ఇద్దరు దళారుల పాత్ర ఉన్నట్లు తేల్చి.. జైలుకు పంపారు. కొందరి బదిలీలు, మరికొందరి సస్పెన్షన్లతో వ్యవహారానికి పాతరేశారు. అప్పట్లో చక్రం తిప్పిన స్థానిక వైకాపా కీలక నేత, దళారుల జోలికి మాత్రం వెళ్లలేదు. బాధితులకు నేటికీ న్యాయం జరగలేదు.

అప్పట్లో దేవీపట్నం మండలం గుబ్బలంపాలెంలో ఏడుగురు గిరిజన రైతులకు అందాల్సిన 30 ఎకరాల భూపరిహారం (రూ. 2.20 కోట్లు) పక్కదారి పట్టింది. కొయ్యల వీరవరంలోని ఊర కొండ వద్ద అర్హులు ఉన్నారంటూ నకిలీ పత్రాలు సృష్టించారు. 82.37 ఎకరాలకు సంబంధించి 21 మంది రైతుల పేరుతో రూ. 6.17 కోట్లు మింగేశారు.
నకిలీ పట్టాలు సృష్టించి రూ.కోట్ల పరిహారం పక్కదారి పట్టించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కోయలవీరవరం సమీప ఊర కొండ ప్రాంతం

**పొగపెట్టారు.. పరారయ్యారు..**

ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు పరిపాలన కార్యాలయానికి సంబంధించిన దస్త్రాల తగలబెట్టినప్పుడు కీలక అధికారులు సెలవులో ఉండటం, మరికొందరు అందుబాటులో లేకపోవడంతో ఉద్దేశపూర్వక చర్య అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాలినవన్నీ సంతకాలు లేని జిరాక్స్, పనికిరాని పత్రాలేనని అధికారులు శనివారమే తేల్చేసి అత్యుత్సాహం ప్రదర్శించారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సంఘటనా స్థలాన్ని ఆదివారం పరిశీలించి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. చిత్తుకాగితాలేనని మీరు ఎలా తేల్చేస్తారు... ఎవర్నయినా కాపాడే ప్రయత్నం చేస్తున్నారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అంతా పరిశీలించాక వాస్తవాలు వెల్లడిస్తామని అధికారులు మాట మార్చడం గమనార్హం. దస్త్రాలు కాల్చేసిన ఘటన వివాదాస్పదం అవ్వడంతో మన్యంలో భూ పరిహారం అక్రమాల్లో చక్రం తిప్పిన దళారులు కొందరు అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం గమనార్హం. కాకినాడ, తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ, అనకాపల్లి, విశాఖ జిల్లాల పరిధిలో రూ. 4,202.69 కోట్లతో జరగాల్సిన పోలవరం ఎడమ ప్రధాన కాలువ నిర్మాణ పనులు, భూసేకరణ కూడా ధవళేశ్వరంలోని కార్యాలయమే పర్యవేక్షిస్తోంది. కాల్చివేసిన దస్త్రాల్లో ఈ పత్రాలూ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బెంగతో నా భర్త మృతి చెందారు**

మాకు రావాల్సిన భూ పరిహారాన్ని అధికారుల అండతో దళారులు నకిలీ పట్టాలతో మింగేశారు. నా భర్త అధికారుల చుట్టూ తిరిగి బెంగతో ఏడాది క్రితం మృతి చెందారు. భూ పరిహారం కోసం అయిదేళ్లుగా తిరుగుతూనే ఉన్నాం.. నేటికీ అందలేదు. ఇప్పుడు దస్త్రాలు దహనం చేయడంతో మరింత భయంగా ఉంది. మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

**పరిహారం మరొకరికి ఇచ్చేశారు**

చినరమణయ్యపేట పంచాయతీ కె.వీరవరంలో సర్వే నంబరు 20లో మాకు 10.4 ఎకరాల భూమి ఉంది. భూ దస్త్రాలు మా వద్ద ఉన్నా.. 5.40 ఎకరాలకు సంబంధించి రూ.42 లక్షల పరిహారాన్ని వేరొకరికి చెల్లించామని అధికారులు చెప్పడంతో కంగుతిన్నాం. దీనిపై ఏఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని అధికారులు చెప్పారు. నేటికీ మాకు న్యాయం జరగలేదు. అయిదేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం.

## హైదరాబాద్‌లో పాపన్న గౌడ్ విగ్రహం

- మొదటి పేజి తరువాయి
ప్రభుత్వం తరపున అధికారికంగా సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం చేసుకుంటున్నం. బడుగు, బలహీనవర్గాలపై మా ప్రభుత్వా నికి ఉన్న చిత్తశుద్ధి తెలుపుతుంది. బలహీనవర్గాలు అంటే ఏం సాధించలేమని అనుకుంటారు. బడుగు వర్గాలకు పాపన్న గౌడ్ ఆదర్శం. ప్రభుత్వం తరపున సర్వాయి పేట గ్రామం పక్కన ఉన్న ఖిలాశ్ పూర్ ను కూడా టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తం. మంత్రి పొన్నమ్ టూరిజం శాఖతో మాట్లాడి 4 కోట్ల 70 లక్ష లకు ఈరోజు జీవో ఇస్తున్నం. ఈ ప్రాంతాలకు ఇతర ప్రాంతాల నుంచి కూడా టూరిస్ట్ లు రావాలి. పాపన్న జీవితంపై బుక్ తయారు చేశారు. వీటిని ప్రింట్ చేయ డానికి బీసీ వెల్ఫేర్ శాఖ నిధులు ఇస్తుంది. తాను అను కున్న లక్ష్యాన్ని సాధించిన వ్యక్తి సర్దార్ పాపన్న. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి' అని సూచించారు.

**పాపన్న నేటి తరానికి ఆదర్శం: మంత్రి పొన్నం**

గాంధీ భవన్ లో పీసీసీ కల్లు గీతా కార్మిక విభాగం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు గ్రాండ్గా జరుపుకున్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'ఆనాడు రాజ్యాధికారం కోసం వారి పోరా టాన్ని బడుగులను ఐక్యం చేసుకొని ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం. అందరూ ఆయన జీవిత చరిత్ర తెలుసుకోవాలి. ఈరోజు ప్రజాస్వా మ్య పద్ధతిలో పెన్ను ద్వారా పోరాటం, ఓటు ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు సాగాలి' అని పిలుపునిచ్చారు

## రాహుల్ గాంధీ, ఖర్గేలకు కేటీఆర్ లేఖాస్త్రం

- మొదటి పేజి తరువాయి
కాంగ్రెస్ సర్కారు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఘనంగా ప్రకటించారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉందని, అరకొర రుణమాఫీతో సరిపెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో లక్షల సంఖ్యలో రైతులు ఉండగా, వారిలో రుణమాఫీ అందనివారే ఎక్కువమంది ఉన్నారని కేటీఆర్ వెల్లడించారు. ఆ రైతులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారికి రుణమాఫీ నిరాకరించారని ఆరోపించారు.
రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, కానీ అధికారంలోకి వచ్చాక లబ్ధిదారుల సంఖ్యలో భారీగా కోతపెట్టారని మండిపడ్డారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీ వాట్సాప్ లో ఓ హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేస్తే... వారం రోజుల వ్యవధిలోనే లక్ష ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 36.68 లక్షల మంది రైతులకు రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యను 14.31 లక్షల మేర తగ్గించిందని వెల్లడించారు. 47 లక్షల మంది రైతులకు గాను 22.37 లక్షల మందినే చూపిస్తోందని ఆరోపించారు.

## జార్ఖండ్ రాజకీయాల్లో ట్విస్ట్ ..బీజేపీలోకి మాజీ సీఎం చంపై సోరెన్

- మొదటి పేజి తరువాయి
కాగా జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ ఇటీవల జైలుకు వెళ్లిన ప్పుడు సీఎం బాధ్యతలు చంపై చూసుకున్న విషయం తెలిసిందే.
నేను పార్టీ మారడం లేదు వ్యక్తిగత పనికోసమే హస్తినకు వచ్చా: చంపై సోరెన్ తాను బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వా ర్తలను జార?ండ్ మాజీ సీఎం, జేఎంఎం సీనియర్ ఎమ్మెల్యే చంపై సోరెన్ కొట్టిపారే శారు. తాను ఢిల్లీలో ఎవర్నీ కలవలేదన్నా రు. వ్యక్తిగత పనితో పాటు తన పిల్లలను కలిసేందుకే ఢిల్లీకి వచ్చానన్నారు. ప్రస్తు తం ఎక్కడ ఉన్నానో జీవితాంతం అక్కడే ఉంటానంటూ పార్టీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యా నించారు.

## కోల్ కతా హత్యాచార ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు

కోల్ కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో నైట్ డ్యూటీలో ఉన్న ట్రెయినీ డాక్టర్ పై హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. కాగా, ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో సోమవారం నాడు విచారణ జరగనుంది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరపనుందని సుప్రీంకోర్టు వెబ్ సైట్ లో పేర్కొన్నారు. ఈ బెంచ్ లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తో పాటు, జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా కూడా ఉన్నారు.
కాగా, కోల్ కతా హత్యాచార ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించాలంటూ సీజేఐ డీవై చంద్రచూడ్ ను ఉద్దేశించి మోనికా సింగ్ అనే వైద్యురాలు ఓ లేఖలో విజ్ఞప్తి చేశారు. తక్షణమే నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## డాక్టర్లు నిరసన తెలపడం సబబే... కానీ డ్యూటీకి ప్రాధాన్యత ఇవ్వాలి

- మొదటి పేజి తరువాయి
నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కోల్ కతా హత్యాచార ఘటన దారుణం అని, సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన అని పేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, నిందితులకు కఠినశిక్ష పడాలని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా డాక్టర్లు చేపట్టిన నిరసనలు సబబే అని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. అయితే, విధి నిర్వహణకు కూడా డాక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, విధుల్లో ఉంటూనే నిరసనలు తెలపాలని విజ్ఞప్తి చేశారు. అవుట్ పేషెంట్ సేవలు (ఓపీ), ఎమర్జెన్సీ సేవలు నిలిపివేయడం వల్ల రోగులు చాలా ఇబ్బంది పడతారని వివరించారు. వైద్యులపై దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని గతంలో కాంగ్రెస్ పార్టీ చట్టం తీసుకువచ్చిందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కమలా హారిస్ కంటే నేనే అందంగా ఉంట

- మొదటి పేజి తరువాయి
అదే కోరుకుంటున్న. చూడటానికి కమల కంటే నేను చాలా బాగుంటాను. ఆమెతోపోల్చితే.. నేను మంచిగా ఉంటానని భావిస్తున్న. తెలివితేటలు గల వ్యక్తిగా కనిపిస్తాను. ఆమె ఏ విష యాన్నైనా చెత్తగా చెబుతారు. మాటల్లోనే అబద్ధాలు దొరికిపోతాయి. టైమ్ మ్యాగజైన్ వద్ద కమలా హారిస్ ఫొటోలే లేవు' అని ట్రంప్ ఎద్దేవా చేశారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు....

- సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు అనుగుణంగా నేటి యువతరం నడుచుకోవాలి.......సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ శివాజీ కంటే ముందు సూపరి పాలనలో అందించిన వీరుడు, భూస్వాములకు,జాగిర్దారులకు,వారి ఆగడాలకు, వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. మొగల్ పాలకులను ఎదిరించి దాదాపు 22 కోటలను చేయించి గోల్కొండ కోటను తొలి బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్న గోల్కొండ కోటను ఏలిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. అలాంటి నాయకుడి ఆశయాలు అనుగుణంగా నేటి యువతరం నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి. సతిష్ గౌడ్,మాసాపేట. నరేందర్ గౌడ్, మిట్టపల్లి. పాండుగౌడ్,మిట్టపల్లి భాస్కర్ గౌడ్,మాసపేట.రాజు గౌడ్, భైరి సంపత్ గౌడ్,గంధమల్ల. కిష్టయ్య, దూడల దశరథ గౌడ్, మామిడాల కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికార సాధనే పాపన్న గౌడ్ కు నిజమైన నివాలి ....

- ఎరుకల వెంకటేష్ గౌడ్ (గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు)



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 18:** బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నిజమైన నివాలి అని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు బహుజన విప్లవ వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి వేడుకలను ఆదివారం నాడు తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీ రాంమూర్తి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు ఈకార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోకొండ లింగయ్య గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్,కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్, పాముల రాజు గౌడ్, తుర్కపల్లి సొసైటి అధ్యక్షుడు కొక్కొండ నరసిమ్మలు గౌడ్,పాముల నర్సింలు గౌడ్,తునికి కృష్ణ మూర్తి గౌడ్,బాగమ్మల శ్రీకాంత్ గౌడ్,కొక్కొండ పోచయ్య గౌడ్,డొంకెన కిష్టయ్య గౌడ్,కట్కూరి గణేష్ గౌడ్,పల్లె విఘ్నేష్ గౌడ్,పాముల జహంగీర్ గౌడ్, డొంకేన రాజు గౌడ్,దొంకెన వంశి గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికలు ఏప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామ,మండల స్థాయి నాయకులు




**సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 18:** గ్రామపంచాయతీలలో సర్పంచ్ ల పదవి కాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నా కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక పోరు నిర్వహించకపోవడంతో పోటికోసం స్థానికంగా ఎన్నో ఆశలు పెట్టుకున్న గ్రామస్థాయి నాయకులు నిరాశ నిస్పృహాలకు లోనైతున్నారు వివిధ పత్రికలలో,ఎలక్ట్రానిక్ మీడియాలలో అప్పుడప్పుడు స్థానిక పోరు అదిగో ఇదిగో అంటూ వస్తూవున్న ఊహాజనిత కార్యక్రమాలతో స్థానిక నాయకులు సంతోషానికి లోనై అది మొత్తం ఊహాజణితమే అనడంతో ఉసురుమంటున్నారు. కొన్ని ప్రాంతాలలో నైతే తమకు సంబంధించిన సామాజిక వర్గం వారు ఎక్కువ ఉండడంతో ఈసారి ఎలాగైనా తమ వర్గం వారికే రిజర్వేషన్లు కేటాయిస్తారని ఎవరికి వారు ఊహించుకొని పోటీకి సిద్ధమవుతుండడం అక్కడక్కడ కనిపిస్తూ ఉన్నది. ఇదిల ఉండగా స్థానికంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామపంచాయతీలలోని ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఊర్లో ఉండే చోట మోట నాయకుల దగ్గరికి వెళ్లి తన సమస్యలను చెప్పుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మునుపటి రిజర్వేషన్లనే పరిగణలోకి తీసుకొని స్థానికపోరు కు సిద్ధమవుదం అనుకున్న కానీ బీసీ గణన చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దని బీసీ సంఘం నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. గ్రామాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండడంతో ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నాను

# అన్నా చెల్లెళ్ళ అనురాగానికి ప్రతీక ర క్షాబంధన్



ఆత్మీయతకు మారుపేరైన రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక కథనం

రాఖీ అంటే అక్క చెల్లెళ్ళు అన్నదమ్ములకు కట్టే రక్షాబంధనం. అన్నాచెల్లెళ్ల ప్రేమ బంధం. శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకునే రాఖీ సోదర ప్రేమకి సంకేతం. అక్క చెల్లెళు ్ళ సోదరుల చేతికి రాఖీ కట్టి పది కాలాలపాటు చల్లగా ఉండాలని మనసారా కోరుకుంటారు. తమ సుఖాన్నీ సంతోషాన్నీ కోరుకునే సోదరిమణులపై సహజంగానే అన్నదమ్ములకి ఆత్మీయత బలపడుతుంది. అమ్మ ఒడిలో పుట్టి నాన్న సంరక్షణలో పెరిగి ఒకరికొకరు ప్రేమానురాగాలను పంచుకునే అన్నా చెల్లెళ్ల పండుగే రాఖీ. ప్రతి సంవత్సరం శ్రావణమాసం శుక్ల పక్షం పౌర్ణమి రోజు దేశ వ్యాప్తంగా రాఖీ పండుగను జరుపుకోవడం భారతీయ సాంప్రదాయం. అక్క చెల్లెళ్లకు అభిమానం అనురాగం ఆప్యాయతను పెంచుతూ కష్టనష్టాలు సుఖ సంతోషాల్లో మేము మీకు అండగా ఉన్నామంటూ భరోసాను సోదరులకు కల్పించేదే రక్షాబంధన్. రాఖీ పండుగ నాడు అక్కచెల్లెళ్లు తమ సోదరులకు కట్టే రాఖీ వారి ఆత్మీయత అనుబంధాలతో ముడిపడి తమ సోదరులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటే తమ అక్కాచెల్లెళ్లు సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో క్షేమంగా ఉండాలని అన్నదమ్ములు కోరుకుంటారు. అన్నచెల్లెళ్ల మధ్య మమకారాలు మరిచిపోకుండా ఉండేదుకు ఏడాదికోసారి గుర్తుకు తెచ్చే రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలను అనుబంధాన్ని పెంపొందించే పండుగను రాఖీ పౌర్ణమిగా వ్యవహరిస్తారు. దీనినే కొన్ని ప్రాంతాల్లో జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. సోదరభావానికి రక్త సంబంధానికి నిలువెత్తు నిదర్శనమైన పండుగను అన్నా చెల్లెళ్ల మధ్య బంధానికి ప్రతీకగా నిర్వహించుకోవడం పూర్వం నుండి ఆనవాయితీగా వస్తోంది. అన్నయ్యలు కలకాలం చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ చెల్లెళ్లు ఎంతో ప్రేమతో రాఖీలు కడుతారు. ఆత్మీయంగా ఎంతో ప్రేమానురాగాలతో రాఖీ పండుగను జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా అన్నాచెల్లెళ్ళు ఆత్మీయంగా ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్న రాఖీ పండుగ రానే వచ్చింది. చెల్లెలు పరుగుపరుగున రాఖీలు కొనితెచ్చి ముందుగా అన్నయ్యల సుదుటిపై కుంకుమ తిలకం దిద్ది నోట్లో మిఠాయిలు పెట్టి ఆ తరువాత రాఖీలు కడుతారు. నాకు నీవు రక్ష అంటూ సోదరీమణులు రాఖీ కట్టి తమ ఆత్మీయ బంధాన్ని చాటుకునేదే పండుగ రాఖీ పౌర్ణమి. సోదరీ సోదరులు ఆత్మీయానుబంధానికి ప్రతీక రక్షాధారణం. సకల సంపదలు చేకూరాలని కోరుతూ తోబుట్టువులు సోదరునికి రాఖీ కట్టడం చెల్లెలు ప్రేమను వెలకట్టలేని అన్నయ్యలు తమ ఆర్థిక స్థోమతను బట్టి ఏదో ఒకటి బహుమతి లేక నగదు ఇవ్వడమో చేసి చెల్లెళ్లను దీవించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా సోదరుడు అన్నీ తానై జీవితాంతం నీకు రక్షణ కల్పిస్తానంటూ సోదరికి మాట ఇస్తాడు. ఈ విధంగా అన్నాచెల్లెళ్ల మధ్య మమకారాలు మరిచిపోకుండా ఉండేందుకు ఏడాదికోసారి వచ్చే రాఖీ పండుగ అనుబంధాలను గుర్తుకు తెస్తుంది.

### పురాణాల్లో రాఖీ ప్రస్తావన

రాఖీ పండుగకు సంబంధించి పురాణాలలో చాల కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీ కృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా నిండు కౌరవ సభలో దుశ్శాసనుడి దురాగతం నుండి ద్రౌపదిని కాపాడుతాడు. మరో కథనం ప్రకారం శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. దేవతలు సైతం రక్షా బంధనానికి అంతటి విలువనిచ్చారు. అందుకే రాఖీ పండుగకు ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే శ్రావణమాసంలో వచ్చే ఈ పౌర్ణమినాడు బ్రాహ్మణులంతా వేదపఠనం చేస్తారు. శ్రావణ పౌర్ణమి రోజున తోబుట్టువులు సోదరులు తలపెట్టిన ప్రతీకార్యం జయం కావాలని ఆకాంక్షిస్తూ సిరిసంపదలు కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ సోదరుల చేతికి రాఖీ కట్టి హారతులిస్తారు. అనంతరం సోదరులు ప్రేమాభిమానాలకు గుర్తుగా అక్కాచెల్లెళ్లును కంటికి రెప్పలా కాపాడతామని ప్రమాణం చేసి వారికి కానుకలు ఇచ్చి సంతోషపెట్టడం తరతరాల సంప్రదాయంగా నేటికి కొనసాగుతోంది.

### అమ్మానాన్నల్లో సగం- అనుబంధానికి సర్వం

అన్నా చెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా ఆజన్మాంతం చెల్లికి రక్షగా ఉంటాడనే చెల్లి అన్నకు రాఖీ కడుతుంది. అన్న అనే పదానికి ఎందరో ప్రముఖులు రకరకాల నిర్వచనాలు ఇచ్చారు. అమ్మలో సగం నాన్నలో సగమై పూర్తి బాధ్యతలు మోసేవాడు అన్న అని చెప్పబడింది. అలాగే చెల్లి తన పూర్తి బాధ్యతను రాఖీ కట్టడం ద్వారా తన అన్న జీవితాంతం తనకు రక్షగా ఉండాలని కోరుకుంటుంది. సృష్టిలో అతి పవిత్రమైన బంధం అన్నాచెల్లెళ్ల అనుబంధం. ఈ అనుబంధంపై చరిత్రలో ఎన్నో సినిమాలు వెలుగులోకి వచ్చాయి. అవన్నీ అన్నా చెల్లెళ్ల అనురాగానికి కొన్ని మచ్చుతునకలు మాత్రమే అయితే ప్రస్తుత సమాజంలో సైతం ప్రతి చెల్లి ఒక మంచి అన్నను పొందాలని కోరుకుంటుంది. ఒక తల్లికి పుట్టకపోయిన అన్నా అని ఎవరైనా పిలిస్తేనే ఒళ్లు పులకరించిపోతుంది. ఆ పిలుపుతో ఆమె పూర్తి బాధ్యత తనదేనన భావన అన్నలో కలుగుతుంది. అలాంటి భావన కోసం ప్రతి అడపిల్ల ఎదురు చూస్తుంది. రాఖీ పౌర్ణమి నాడు ప్రతి కుటుంబంలోని స్త్రీలు వారి సోదరులకు సోదర భావంతో వెలిగే వారికి రంగు రంగుల రాఖీలు కట్టి వేడుకలు జరుపుకుంటారు. ఈ కాలంలో ఏ మహిళ అయినా తనకు పరిచయం ఉన్న పురుషునికి సోదరభావంతో రాఖీ కట్టడం రాఖీ పంపడం దాన్ని అందుకున్న పురుషుడు ఆమెను సోదరిగా భావించి బహుమతులను ఇవ్వడం ఆచారంగా వస్తుంది.

### కళకళలాడే వ్యాపార సముదాయాలు

రాఖీ పండుగ వస్తుందంటే చాలు అన్ని దుకాణాలు అమ్మకాలతో కళకళలాడుతాయి. అన్ని ప్రాంతాల్లోను ప్రత్యేక రాఖీల అమ్మకాల స్టాల్స్ వెలుస్తాయి. ఎవరి స్థాయికి తగ్గట్లు వారు రాఖీలను కొనుగోలు చేస్తుంటారు. కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిటలాడుతాయి. రాఖీల కోసం ఆడపిల్లల దుకాణాల వద్ద గుమిగూడి ఉండటం కనిపిస్తుంది. రాఖీ ఖరీదు ఒక రూపాయి నుంచి మొదలు కొని వెయ్యి రూపాయల వరకు ఉన్నాయి. నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా వినియోగదారులను ఆకట్టుకోవడానికి విభిన్న వినూత్న రాఖీలను అమ్ముతున్నారు. పట్టణంలో వెలసిన రాఖీ సెంటర్లలో పూసలు రాళ్లు ప్లాస్టిక్ దూది మెరిసే కవర్లలో రుద్రాక్షలతో బంగారు వెండితో తయారు చేసిన రాఖీలను కూడా అమ్ముతున్నారు. చిన్న పిల్లలను ఆకర్షించడానికి చోటా భీమ్ స్పైడర్ మ్యాన్ డోరేమాన్ సహా వివిధ రకాల జంతువుల నమూనాల రాఖీలు అమ్ముతున్నారు. అదే విధంగా రాఖీ పండగ నాడు రాఖీలతో పాటు స్వీట్లకు కూడా ఎక్కువగానే గిరాకీ ఉంటుంది. రాఖీలను కట్టే మహిళలు తమ వెంట స్వీట్లను తీసుకొచ్చి తమ వారికి నోరును తీపి చేస్తారు. దాని కోసం స్వీట్ల షాపుల యజమానులు కూడా తాత్కాలికంగా అక్కడక్కడ షామీయానాలతోపాటు స్వీట్లను అమ్ముతున్నారు. ఈ రాఖీ పౌర్ణమి నాడు సోదర సోదరీమణలంతా రాఖీ పండుగను జరుపుకుని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మరో అమ్మలాంటి అక్కయ్యలకు చిన్నారి చెల్లమ్మలకూ రాఖీ పండుగ శుభాకాంక్షలు.




# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 18:**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఆదివారం రోజు యాదిగిరిగుట్ట పట్టణంలో,ఆలేరు పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట ఆలేరు పట్టణంలో నివాళులర్పించడం జరిగిందన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామం లో ఆగస్టు 18,1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మించడన్నారు. పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు,మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడనిపూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు. బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడని కొనియడారూ. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట,ఆలేరు పట్టణాల మున్సిపల్ కౌన్సిలర్లు,మండల,పట్టణ నాయకులు కార్యకర్తలు గౌడ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,** రాఖీ పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు పరచడమైనదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కావున ప్రజలు గమనించగలరని కోరినారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయండి

- అక్రమ రవాణా, అసాంఘిక శక్తులను అణచి వేయండి
- పోలీస్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమర్



**పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు 19, సీకే న్యూస్:** పలమనేరు నియోజకవర్గం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో, నియోజకవర్గంలోని, పలమనేరు అర్బన్ మరియు రూరల్, వి. కోట, గంగవరం మండలాలకు చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్లతో ఆదివారంఆయన సమావేశం అయ్యారు. పలమనేరు ప్రాంతం కర్ణాటక, తమిళనాడు సరిహద్దు కావడంతో, అక్రమ రవాణా కార్యకలాపాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నందున, దాన్ని కట్టడి చేయాలని ఆయన తెలియజేసారు. ప్రశాంతతకు మారుపేరైన పలమనేరులో, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారెవరైనా ఉపేక్షించవద్దని, అందుకు తమ వైపు నుంచి పోలీస్ శాఖకు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఇక అసాంఘిక శక్తులను అణిచి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా గంజాయి రవాణా పూర్తి స్థాయిలో కట్టడి కావాలన్నారు. అదేవిధంగా పలమనేరు పట్టణం, వి.కోటలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సీఐ లు మురళీ మోహన్,నరసింహ రాజు, ప్రసాద్, సోమశేఖర్ రెడ్డి లు ఉన్నారు.

# చర్ల మండల ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యు) నూతన కమిటీ ఎన్నిక

- మండలంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కై ప్రగతిశీల మహిళ సంఘం నాయకత్వం కృషి చేస్తుంది.
- కలకత్తాలో మెడికల్ విద్యార్థులపై జరిగిన దాడిని ఖండించండి.
- వైద్య విద్యార్థిని హత్య పై సమగ్ర విచారణ జరిపించాలి.
- మెడికల్ విద్యార్థిని పై అత్యాచారం చేసిన కామందుల ను కఠినంగా శిక్షించాలి.
- ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యు) చర్ల మండల కమిటీ కమిటీ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 18,**
చర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో జరిగిన పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన సమక్షంలో చర్ల మండలం నూతన కమిటీని 14 మందితో ఏర్పాటు చేయడం జరిగింది మండల కార్యదర్శిగా ఎస్.కె మెహమాద, మండల అధ్యక్షురాలుగా పూజారి సామ్రాజ్యం, సహాయ కార్యదర్శిగా సిమిడి సుజాత, ఉపాధ్యక్షురాలుగా లక్ష్మి కోశాధికారిగా నాగమని ఎన్నుకొని మిగిలిన వారిని సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ చర్ల మండలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రగతిశీల మహిళా సంఘం మరియు సంఘం నాయకత్వం కృషి చేస్తుందని అన్నారు. చర్ల మండల మహిళా లోకానికి ఈ నాయకత్వం అండగా ఉంటుందని అన్నారు ప్రసాదిత్య సమాజంలో స్త్రీ విముక్తి కోసం స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం పోరాడవలసిన పరిస్థితి ఉన్నది అని అన్నారు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని అంశాలలో స్త్రీ పాలుపంచుకున్నప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు అనంతరం చర్ల అంబేద్కర్ సెంటర్లో ప్రజలు ప్రజాస్వానికి వాదులు విద్యార్థులు యువత యావత్తు సమాజం మొత్తం కూడా మెడికల్ విద్యార్థినిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని అన్నారు మెడికల్ విద్యార్థిని పై అత్యాచారం చేసిన కామాంధులను కఠినంగా శిక్షించాలని తద్వారా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు న్యాయస్థానాలు చర్యలు తీసుకోవాలని అన్నారు దేశంలో కులం మతం ప్రాంతం వయస్సుతో సంబంధం లేకుండా మహిళలపై జరుగుతున్న దాడులు అత్యంత బాధాకరం ఈ దాడులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహించడం స్పందించకపోవడం మహిళలకు రక్షణ కల్పించకపోవడం మహిళలకు తరపున నిలబడకపోవడం అత్యంత దుర్మార్గం అని అన్నారు మరణించిన మెడికల్ విద్యార్థిని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్నారు వైద్య విద్యార్థిని హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఈ హత్యలో ఈ హత్యాచారంలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని ఎవ్వరిని విడిచిపెట్టకుండా కఠినాతి కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు అనంతరం అత్యాచారానికి పాల్పడిన కామాంధుని దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం చర్ల మండలం కార్యదర్శి ఎస్కె మెహమదా అధ్యక్షులు పూజారి సామ్రాజ్యం ఉపాధ్యక్షులు శాంత కోశాధికారి నాగమణి ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు సరిత కృష్ణవేణి ధనలక్ష్మి లక్ష్మి కుమారి రాజమ్మ ఈశ్వరి సూరమ్మ రాణి దుర్గ మరియు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు కొండ చరణ్ చర్ల మండల పార్టీ కార్యదర్శి కౌశిక్ పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్ తదితరులు పాల్గొన్నారు

# కర్ణాటక మద్యం స్వాధీనం-ఒకరి అరెస్టు



**పలమనేర్ నియోజకవర్గం ఆగస్టు 18 సీకే న్యూస్:**రాబడిన సమాచారం మేరకు, కుప్పం పలమనేరు జాతీయ రహదారిలో తనిఖీలు నిర్వహిస్తుండగా... కారులో 13 కేసుల కర్ణాటక మద్యం నాలుగు కేసుల బీరు బాటిల్స్ ఉన్నట్లు గుర్తించి, కారును మరియు రాజేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు, సీఐ నరసింహరాజు తెలియజేశారు. మద్యం విలువ 84 వేల రూపాయలు, కారు విలువ సుమారు రెండు లక్షల వరకు ఉండవచ్చుని, అక్యూజ్డ్ పుంగనూరు కు చెందిన వ్యక్తిగా ఆయన తెలియజేశారు.
ఈ ప్రెస్ మీట్ లో సిఐ నరసింహరాజుతోపాటు, ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గుడుంబా రవాణా చేసే ముఠా అరెస్ట్

- 160 లీటర్ల గుడుంబా పట్టివేత
- చత్తీస్గఢ్ నుంచి రవాణా



**సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**
ములుగు జిల్లా వాజేడు మండలం,టేకులగూడెం శివారులలో 18 వ తారీఖు ఉదయం గుడుంబా రవాణా చేస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం అందుకున్న పోలీసులు వారు గ్రామ శివారులలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు మగ వ్యక్తులు రెండు ద్విచక్రవాహనాలపై చత్తీస్గడ్ నుండి టేకులగూడెం గ్రామం వైపు వస్తూ పోలీస్ పార్టీని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా అనుమానంతో అప్రమత్తమై వారిని పోలీస్ వారు వెంబడించి పట్టుకున్నారు.
వారి దగ్గర నుండి 10 ప్లాస్టిక్ సంచులు నుండి ప్రభుత్వ నిషేధించిన నాటు సారాయి వాసన వస్తుండగా తనిఖీ చేయగా నాటుసారా సుమారు 160 లీటర్లు ఛత్తీస్గఢ్ నుండి కొనుగోలు చేసి దానిని తెలుపు రంగు గల ప్లాస్టిక్ సంచులు పోసుకొని వస్తుండగా దానిని పోలీసు వారు స్వాధీనం చేసుకున్నారు
దీని విలువ సుమారు %=o%.64000/- గా పోలీసులు అంచనా వేశారు.
వారిని విచారించగా వారి పేర్లు తాడూరి రవీందర్, చిన్న గొల్లగూడెం గ్రామం,దాగం మధుసుధన్ రావు,ధర్మారంగ్రామం,తల్లాడి ప్రశాంత్,పేరూరు గ్రామం మరియు కురుసం నరేష్, పూసూరు గ్రామం అని తెలియజేయడం జరిగింది. మరియు వీరి దగ్గర నుండి రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై గుర్రం.కృష్ణ ప్రసాద్, మరియు హెడ్ కానిస్టేబుల్ %ఖ%.సాంబశివ రావు, పోలీస్ కానిస్టేబుల్ పి.నరేష్, టి .మరేశ్వర రావు, ఏ .ఎంకటేశ్వర్లు,జి . నవీన్ పాల్గొనడం జరిగింది.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**అదివారం బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొని పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అనుసరణీయమని పేర్కొన్నారు. మహనీయుల త్యాగ నిరతి నేటి తరాల వారు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ పోరాట తెగువ అసామాన్యమైనదని కొనియాడారు. మొఘల్ రాజుల కాలంలో దౌర్జన్యాలు, అణిచి వేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న అన్నారు. పాపన్న గౌడ్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసమాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేనని భావన పెంపొందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ గౌడ కులాల వారికి తాటి బెల్లం తయారీకి, తాటి చెట్లు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా నాటుటకు, మహిళా శక్తి సంఘాల ద్వారా తాటి బెల్లం విక్రయాల గురించి మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సాహకంగా సాగేందుకు పలు సూచనలు చేశారు. కాటమయ్య రక్ష పథకం ద్వారా గౌడ కులస్తులకు రక్షణ కిట్స్ అందించడం మరియు శిక్షణఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా పరిపాలన అధికారి గన్యా, బండి రాజుగౌడ్, అందెం గంగరాజు , కె. గౌతమ్, ఆబ్కారి శాఖ టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ. , జె. రమేష్, ఆబ్కారి శాఖ ఎస్.ఐ. , పాసిని వెంకన్నగౌడ్ , బి. రవి గౌడ్ , ఇజ్జగాని రవి గౌడ్ , కొదుమూరి సత్యనారాయణ, బొర్రా జయమ్మ , మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నా, చెల్లెలు, విద్యార్థిని, విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.



- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఆగస్ట్ 18:**
అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖీ పండుగని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తెలిపారు. రాఖి పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ అన్నా, చెల్లెలు, విద్యార్థిని, విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని తెలిపారు. నాకు నీవు రక్ష ,నీకు నేను రక్ష , ఇద్దరము కలిసి దేశానికి రక్ష, అనే సోదరీ, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శ్రావణ మాసం మొదటి ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించినారు.

**దేవాలయ పున:నిర్మాణమునకు విరాళములు**
శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో త్వరలో చేపట్టబోయే పున: నిర్మాణములకు సారపాకకి చెందిన అమ్మవారి భక్తులు తొండపు విజయ భాస్కర్ - శ్వేత దంపతులు రూ.5,116/- లను విరాళముగా అందచేసినారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేసినారు.

# గార్ల లో జరిగే పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**ఈనెల 22, 23 తేదీలలో మహబూబాద్ జిల్లా గార్లల జరిగే ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ పిలుపు నిచ్చారు. దేశంలో యువత మొత్తం సామ్రాజ్య వాదం మత్తులో పడిపోయి మద్యంకు బానిసలై మత్తు పదార్థాలకు లోనై తమ జీవితాలను చిత్రం చేసుకుంటున్నారని ఉపాధి ఉద్యోగాల కోసం నిలదీయ వలసిన యువత నేడు భక్తుల ఊబిలో కొట్టుకుపోతుందని ఆయన అన్నారు. కుటుంబాలకు రేషన్ కార్డులకు పథకాలకు ఆంక్షలు పెట్టే ప్రభుత్వాలు యువతకు ఎందుకు ఆంక్షలు పెట్టడం లేదు ప్రతి చదువుకున్న యువకులకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు డిగ్రీలు పీజీలు పిహెచ్డీలు చేసి ఉద్యోగాలు లేక పిచ్చోళ్లై యువకులంతా రోడ్లమీద తిరుగుతున్నారు. విద్యుత్ నరాలు కలిగినటువంటి యువత ఈ దేశానికి కావాలి ఈ దేశం మార్పు చేయాలి రాజకీయాల్లోకి యువత రావాలి.విద్యార్థి యువకులు ఎప్పుడైతే రాజకీయాల్లోకి వస్తారో అప్పుడే ఈ దేశ నవ సమాజంలోకి నిట్టపడుతుందని వారు అన్నారు అందుకే విద్యార్థి యువకులకు రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు వారి హక్కులను తెలియజేయడం కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని దీనిలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.రాజకీయ శిక్షణ తరగతులకు ప్రారంభోపాన్యాసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు చేయగా ఏ ఐ కే ఎం ఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య ,ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఇందూరు సాగర్ కోల లక్ష్మీనారాయణ పాల్గొంటారని వారు అన్నారు.

# జర్నలిస్టు డే సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు

- ఉత్సాహం గా పాల్గొన్న మహిళలు...
- ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపహాడ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు...
- ముగ్గుల పోటీకి సహకారం అందించిన బ్రిలియంట్ సంస్థల అధినేత బి ఎన్ ఆర్....




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**
ప్రజలకు- అధికారులకు మధ్య వారదులుగా పనిచేసే జర్నలిస్టులు సారధ్యంలో ముగ్గుల పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల ఆవరణలో ఆదివారం అంగరంగ వైభవంగా ముగ్గులు పోటీలు కొనసాగాయి. ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తొలిసారి మహిళల ప్రతిభను గుర్తిస్తూ రక్షాబంధన్ , వినాయక చవితి, జర్నలిస్ట్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గు, రంగులు అన్ని రకాల ఏర్పాట్లు జర్నలిస్టులే సమకూర్చారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పై వార్త కథనాలు ప్రచురిస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రజల సమస్యలు అధికారులకు తెలియజేస్తూ సమస్య పరిష్కారానికి పనిచేస్తున్న జర్నలిస్టులు ఆదర్శంగా ఉంటున్నారని అన్నారు. సమస్య ఏదైనా పాత్రికేయుల దృష్టికి తీసుకురావచ్చుని సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ కూడా సెప్టెంబర్ 06 వ తేదీన అతిధుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, మెమెంటోస్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకారం ఇచ్చిన దాతలకు జర్నలిస్టులు తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ముగ్గులు పోటీ నిర్వహణ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత బి ఎన్ ఆర్, కార్తికేయ, ఐకెపి ఎపిఎం నాగార్జున, సిడిపిఓ ప్రమీల, సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, కాంగ్రెస్ నేతలు ఇంగువ రమేష్, పూల పెల్లి సుధాకర్ రెడ్డి,గూగులోత్ కిషోర్, షేక్ రహీం, జెర్రిపోతుల పవన్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**
టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి భద్రాచలం మండలంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఆర్ఎస్ బాలాజీ రాజు, కుంజ వెంకట రమణమూర్తి కలిసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘానికి వారు చేసిన కృషిని అభినందించారు భావి జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ విరమణ సమయాన్ని సంఘ సేవకు సామాజిక స్పృహతో సమయాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ కృష్ణ, బి కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు డి.తావూరియా ,ఎస్ శైలజ, ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, ఐటీడీఎస్ సబ్ కమిటీ కన్వీనర్ తేజావత్ బాలు, బూర్గంపాడు అధ్యక్షులు ఎం సత్యనారాయణ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, భద్రాచల మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సముదాయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు....

సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ ఆదర్శం, ఆచరణీయమం......జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే






సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 18:బడుగు, పేద, బహుజనుల అభ్యున్నతి కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని, ఆచరణీయమని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు.ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఆ కాలంలోనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేదలు,బడుగు,బలహీనుల కోసం చేసిన పోరాటాలు,సంస్కరణలను అందరూ ఆదర్శంగా తీసుకొని ఆచరించాలని అన్నారు. వారు చూపిన బాటలో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆర్థిక బలోపేతానికి అందజేస్తున్న అన్ని అభివృద్ధి సంక్షేమ ఫలాలను వారికి అందేలా మనం కృషి చేస్తేనే సర్వాయి పాపన్న గౌడ్ కు ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. గీత కార్మికులకు సేఫ్టీ మోకుల కిట్స్ పై త్వరలోనే శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి బీమా చెల్లించేందుకు వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలని, వృత్తుల మీద ఆధారపడిన వారికి ప్రభుత్వ నుండి వచ్చే లబ్ధిని వెంటనే అందించాలని అధికారులకు
సూచించారు.కార్యక్రమంలో
జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులు,ఈడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్,జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, వివిధ బీసీ సంఘాల, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# బహుజనులకు రాజ్యాధికారసాధనే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి.

● కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దూపటి వెంకటేష్



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 18:ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించనైనది.ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ.. జమీందారు,జాగిర్దారుల అరాచకాలను సహించలేక కల్లు గీసే కత్తిని పక్కకు పెట్టి ఖడ్గం చేతబట్టి మొగలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటనీ జయించిన మొనగాడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.ఆయన విగ్రహానికి దండలు వేసి దండం పెడితె సరిపోదు,ఆయన పోరాట స్ఫూర్తి తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో బహుజనులకు రాజ్యాధికార సాధనే ధ్యేయంగా బహుజనులు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కుల కై పోరాటాలు చేయాలని అన్నారు.ప్రతి సంవత్సరం లాగానే కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు.హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని ఈ సందర్భంగా యాది చేసుకున్నామన్నారు.గౌడుల ఆరాధ్యుడు కాటమయ్య స్ఫూర్తితో వన సంరక్షణ చేపట్టాలని, పాపన్న స్ఫూర్తితో రాజకీయాలలో రాణించాలని పిలుపునిచ్చారు.కేంద్ర బిజెపి సర్కార్ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని,
ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలని,జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూజారి కుమార స్వామి, బొమ్మకంటి లక్ష్మి నారాయణ, తండ యాదగిరి, దూసరీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమారస్వామిని అభినందించిన ఎమ్మెల్యే సాంబశివరావు



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 18:ఎస్ఎల్ పి సంస్థ. రాష్ట్ర స్థాయిలోఅందించే ,కళాకార్,సేవా రత్న పురస్కారానికి ఇటీవల ఎంపికైన,ఆలేరు నవతెలంగాణ తెలుగు దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి ని,హైదరాబాదు చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో,ఇటీవల పలువురు ప్రముఖుల చేతులమీదుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్,సామాజిక సేవ పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదివారం అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.
సామాజికంగా,జర్నలిస్టుగా ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తూ, ప్రజలకు మరింత సేవ చేస్తూ పురోవృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నూతన కమిటీ సమావేశం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,ఆదివారం భద్రాచలంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాల అనుసారం వారి క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్
మహీమూద్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు యస్ కే ఆలీమ్, యం డి బాబాజీ కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులు గా ఎస్కే ఉస్మాన్ ను.ప్రధాన కార్యదర్శి గా ఎస్.కె ఖాసిం పాషా ను
ఉపాధ్యక్షులు గా ఎండి సయ్యద్ అలీ ను
సహాయ కార్యదర్శి గా ఎస్.కె సైరుద్దీన్ ను
ఆర్గనైజర్స్ గా ఎస్కే సాల్మన్. ఎస్ కే యాకుబ్ పాషా
సభ్యులు గా హుస్సేన్. యాకూబ్ పాషా. అసిఫ్. అమీర్. ముకీబ్ లతో కమిటీ ఏర్పాటు చేశారు.

# కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారంహత్యను ఖండిస్తున్నాం






ఖమ్మం డిస్టిక్ బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ప్రెస్క్లబ్లో వారు ప్రెస్ మీట్ నిర్వహించారులి . ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార హత్యను తాము ఖండిస్తున్నామని ప్రస్తుతం డాక్టర్లు చేస్తున్న విధుల బహిష్కరణ ర్యాలీని తాము పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో డాక్టర్స్ ఏ నిర్ణయం తీసుకున్న తామంతా వారికి సపోర్ట్ గా ఉంటూ వాళ్లతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కేసును తప్పుదోవ పట్టించే విధంగా అక్కడే కొందరు వ్యక్తులు ప్రయత్నించారని అయితే హైకోర్టు ఈ విషయమై సంబంధిత అధికారులకు చివాట్లు పెట్టి సిబిఐకి కేసును లిఅప్పగించిందని ఈ విషయంలో అక్కడి సీఎం మమతా బెనర్జీ గవర్నమెంట్ ఫెయిల్ అయిందని, మమత బెనర్జీ రాజీనామా చేసి తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పత్రిక ముఖంగా ఆయన తెలియజేశారు. లిఅసలైన నిందితులను తప్పించడానికి కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.
తాము ర్యాలీని నిర్వహించబోతున్నట్లుగా పేర్కొన్నారు .త్వరలో తమ బృందం కలకత్తా వెళ్లి ఆమె తల్లిదండ్రులను కలిసి పరామర్శించి, ఈ సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి తమ బృందం కలకత్తా వెళ్లబోతున్నట్లుగా వెళ్లేముందు ప్రెస్ కు తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగ్గాల వెంకటేశ్వర గుప్తా న్యాయవాదా పరిషద్ ఖమ్మంలి , డిస్ట్రిక్ట్ సెక్రటరీ తాళ్లూరి దిలీప్ చౌదరి , సహస్ర వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ పసుపులేటి శ్రీనివాస్ , %వఋ% పబ్లిక్ ప్రాసెక్యూటర్లి రుద్రాక్ష దుర్గారని , విస్తరణ హిందూ పరిషద్ ఉమెన వింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.



# సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా జరగబోవు భారత్ బంద్ కరపత్రాలను విడుదల.

● భద్రాచలం నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకట్రావ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,
సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా ఈ నెల 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ కరపత్రాలను విడుదల చేసిన భద్రాచలం నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకట్రావ్ ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ కు రవాణా వ్యాపార విద్య సంస్థలు ప్రజలు స్వచ్ఛందంగా ఈ యొక్క బంద్ కు సహకరించాలి అని మాల మేధావులు మాల ఉద్యోగులు మాల విద్యార్థులు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ముంపు మండలాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు దేగల వంశీ మాట్లాడుతూ దళితులంతా ఏకమత్యంగా ఉండాలి అని అప్పుడే రాజ్యాధికారాన్ని సాధించవచ్చని ఈ వర్గీకరణ కుట్రపూరితంగా వుందని 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ ని విజయవంతం చేయాలి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, పల్లంటి వెంకన్న , దేగల శివయ్య ,సతీష్, అల్లాడి సంతోష్, నక్క సందీప్, వలపర్ల విక్రమ్, కొత్త ప్రవీణ్, పెరమల్ల సురేష్,రవి, నాని, బన్నీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

కొల్లాపూర్ పీయు పీజీ సెంటర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్



సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:
పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ లో జరుగుతున్న నాలుగవ సెమిస్టర్ పరీక్షలు నేడు రాఖీ పండుగ రక్షాబంధన్ సందర్భంగా సోమవారం అనగా నేడు జరగనున్న ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, ఎమ్మెస్సీ మాథెమాటిక్స్, ఎంకామ్, ఎమ్మెస్ డబ్ల్యూ మరియు ఎంబీఏ పరీక్షలు వాయిదా పడ్డాయని యూనివర్సిటీ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల చీఫ్ సూపరిటెండెంట్ డాక్టర్ మార్క్ పోలోనియస్ ఒక ప్రకటనలో తెలిపారు, అలాగే మంగళవారం నుంచి యధావిధిగా పరీక్షలు జరుగుతాయని వారు విద్యార్థులకు తెలిపారు

# లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 17.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి వేడుకలు గౌడ సంఘం అధ్యక్షులు గంధ మల్ల గోపాల్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలు జరిపినారు .
ఈ కార్యక్రమంలో బోడిగే ఆనంద్ బొడిగె సాయిలు నరసింహ బొడిగె పాండు బొడిగె రాజు గంధంమల్ల నరసింహ పబ్బు బిక్షపతి బోడిగే నరసింహ గోపగోని నవీన్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు.

# టెక్స్ టెల్స్ పార్క్ ఈ ప్రాంత ప్రజలకు చాలా అవసరం

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సికే న్యూస్ ప్రతినిధి:ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు పర్యటించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..

ప్రధానగా ముఖ్యమైన అంశాలు విశ్లేషించుకున్నా మని, పరకాలకు సంబంధిం చిన విషయంపై హైదరాబా దులో మాట్లాడనున్నా మన్నారు. టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఉపయోగ పడుతుందని, టెక్స్ టైల్ పార్క్ విషయం లో గత ప్రభుత్వాలు మాట లకే పరిమితం చేసిందన్నా రు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

గతంలో వరంగల్ కు వచ్చిన ముఖ్యమంత్రి టెక్స్ టైల్ పార్క్ ను ఈ దేశం లో కాదు, ప్రపంచ దేశంలకే రోల్ మోడల్ గా చేయాలని ఉందని, ముఖ్యమంత్రి కొరియా వెళ్లినపుడు%ొ% టెక్స్ టైల్ పార్క్ గురించి అనేక విషయాలు మాట్లాడార న్నారు.

రానున్న రోజుల్లో టెక్ టైల్ పార్క్ కి పెద్ద కంపెనీలు రావడానికి సుముఖం గా ఉన్నారని, ప్రజలు పక్షపతికి గా ఉండేది ఈ ప్రభుత్వమ న్నారు మంత్రి పొంగులేటి. వైఎస్ జల యజ్ఞం లో భాగంగా, కొనేమాకుల రాబోయే కొద్ది రోజుల్లో తప్పకుండా ఓపెన్ చేస్తాం,

ఆ ప్రాంత ప్రజలు ఉపయోగ పడుతుందని, నెల రోజుల్లో లోప్ నూతన హాస్పిటల్ మొదటి ఫ్లోర్ ప్రారంభించి, పాత హాస్పిటల్ షిఫ్ట్ చేస్తామన్నారు.

అంతేకాకుండా..' మున్సిప ల్ పరిదిలో డ్రెయిన్, లోపం తో ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు.. గత ప్రభుత్వం 4 కోట్ల తో మొక్కుబడి గా పనీ చేసింది%ొ% పరకాల లో డ్రెయిన్ సమస్యలు లేకుండా చేస్తాం%ొ% ప్రతి ఇంటి కి కొబ్బరి నీళ్లు ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం మిషన్ భగీరథ బాగోతం బయటపడింది అన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు ఇవ్వాలని ఈ ప్రభు త్వం నిర్ణయం.. మాటల తో కాకుండా,ధనిక రాష్ట్రం అని కాకుండా, అభివృద్ధి, సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకుని పని చేస్తున్నాం%ొ% ప్రజలు కిచ్చిన రూపాయి నుంచి 2 లక్షలు వరకు రుణ మాఫీ చేసినం..

ఇప్పటి వరకు 19 వేల కోట్లు రైతుల ఖాతా లో జమ అయ్యింది%ొ% ప్రధాన ప్రతి పక్షంగా ఉన్న నాయకులు కొంత మంది నీ రెచ్చగొడు తున్నరు.. రానున్న రోజుల్లో అర్హులైన రైతులకు 12 వేల కోట్ల అందిస్తాం%ొ

ఇది ఇందిరమ్మ రాజ్యం%ొ% ఎన్నికల ముందు జాబ్ క్యాలెండరు మాట ఇచ్చి నెరవేర్చుకున్నం,అసెంబ్లీ లో విడుదల చేసినం%ొ% మాటల తో కాకుండా మౌలిక వసతుల విషయం లో ఈ ప్రభుత్వం సదుపాయాలు అందిస్తుంది.' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు...

## సుంకి శాల గ్రామములో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374జయంతి. వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 18.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో.

తెలంగాణ తొలి రాజు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విప్లవ వీరుడు. శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు.

ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి.

గౌడ సంఘం అధ్యక్షులు కొమ్మగాని ఐలయ్య గౌడ్ పూలదండ వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ . రాగిరు మల్లేష్ గౌడ్.ఈతాపు రాములు. ఈతాపు మల్లేశం. కొమ్మగాని జంగయ్య . రాగిరు రాములు గౌడ్. గోపగాని కుమార్. చెరుకు సత్యనారాయణ. దంతూరి రాములు. కోమ్మగాని లక్ష్మయ్య. చెరుకు అంజయ్య . మొగిలిపాక శివ చెరుకు ప్రశాంత్ చెరుకు స్వామి. ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించినారు.

## నాగారం గ్రామంలో ఘనంగా 374 వ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 18.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 15వ బెటాలియన్ లో తీజ్ పండగ సంబరలు .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.గిరిజన తండాలో ఆడపిల్లల పెళ్ళికాని వయసులో ప్రత్యేకంగా జరుపుకునే పండగ తీజ్ పండగ . కాలం మారుతున్న బంజారా లు మాత్రం తమ సంస్కృతిని సాంప్రదాయాన్ని కాపాడుకుంటు వస్తున్నారు.

తీజ్ తమ్ముళ్ల అనుబంధాలు, బావ మరదలా అల్లర్లు చేష్టలు ఈ పండుగలలో ఉంటాయి తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయి .

ఈ పండగ బతకమ్మని పోలి ఉంటుంది , ఈ పండుగలను గోధుమ మొక్కలను 8 రోజులపాటు పూజించి 9 వ రోజు వీరి ఆచారం ప్రకారం నీటిలో నిమగ్నం చేస్తారు.

ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ పీజే చటర్జీ శ్రీధర్ రాజు అసిస్టెంట్ , అడిషనల్ కమాండెంట్ శ్రీధర్ రాజా, ఆర్ ఐ లు లెనిన్ బాబు, జానయ్య, భాస్కర్, సాయిబాబా, వెంకటేశ్వర్లు ఆర్ఎస్ఐలు నాగేశ్వరరావు, సాయికుమార్, కమిటీ మెంబర్ నాగేశ్వరరావు,రాజు, విజయకుమార్, సక్రం, హెడ్ కానిస్టేబుల్స్, హేమ్లా,వినోద్,హరి,వెంకన్న మరియు బోద రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చిన్నారి రక్షిత్ దిరన్ ఆశీర్వదించిన ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి



సి కే న్యూస్ (సంపత్ ) ఆగస్ట్ 18:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఏకే రెడ్డి ఫంక్షన్ హాల్ లో గత వారం రోజుల కింద జరిగిన తెలంగాణ ఉద్యమకారుడు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎరుకలి ఉపేందర్ గౌడ్ కుమారుడి పుట్టినరోజు వేడుకకు అనివార్య కారణాల వల్ల హాజరు కాకపోవడంతో ఆదివారం ఎరుకలు ఉపేందర్ గౌడ్ స్వగ్రామం ముత్తిరెడ్డిగూడెంలో వారి స్వగృహంలో కుటుంబ సభ్యులను కలిసి చిన్నారి రక్షిత్ దిరన్ ని ఆశీర్వదించిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి గారు పంజాబ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల పెంటయ్య, ఓర్సు యాదగిరి, దేవల్ల వెంకన్న,గుర్రాల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## పివిఎన్ఆర్ సెంటెనరీ కాలనీ సమస్యలను పరిష్కరించండి.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక పివిఎన్ఆర్ సెంటెనరీ కాలనీ సమస్యల మీద బ్రాంచ్ సెక్రటరీ ఎర్ర బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జేవియర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ని కలిసి చర్చించడం జరిగింది.స్థానిక పివిఎన్ఆర్ సెంటెనరీ కాలనీలో ఓపెన్ జిమ్ మరియు పార్కు ఏర్పాటు చేయవలెను, స్థానిక పీవీఎన్ఆర్ సెంటినరీ కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ లను వెంటనే ఓపెన్ చేయాలి సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, కాలనీలో ఆర్వో ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తయ్యాల చర్యలు తీసుకోవాలని,కమ్యూనిటీ హాల్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి కాలనీ రోడ్లకు లైటింగ్ ఏర్పాటు చేయాలి , సత్తుపల్లి డిస్పెన్సరీ కి సదుపాయాలు పెంచాలి ,హాస్పటల్లోని బీపీ మానిటర్లు అలానే వైద్యానికి సంబంధించిన పరికరాలు కండిషన్ లో ఉండేలా చూసుకోవాలి ,జేవియర్ ఓపెన్ కాస్ట్ లో స్టేజి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోనవలెను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ జె వి ఆర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ ఎం రామారావు అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్



సీకే న్యూస్ చేగుంట ఆగస్టు 19 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ ) మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల గ్రామానికి చెందిన ఎల్లమైన ముత్యాలు కుమార్తె వివాహానికి హాజరై వధవరులను ఆశీర్వదించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, అనంతరం మండల్ కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ పెళ్లికి హాజరై వారికీ ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంటల మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,బోనాల గ్రామ అధ్యక్షుడు పుల్లూరి రమేష్, ఉపాధ్యక్షులు కర్నే సంతోష్,యువజన నాయకుడు జుర్రు సంతోష్, కిసాన్ అధ్యక్షులు స్వామి, ప్రశాంత్, స్వామి,రాధాకృష్ణ, కర్రే సాయి,తదితరులు పాల్గొన్నారు

## రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 20న మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాలపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## బొలుగుల నరసింహ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన.

● యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 18.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలోఈ రోజు అరూరు గ్రామంలో బోలుగుల నరసింహ అనారోగ్యం కారణాల వల్ల మరణించాడు, వారి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని %ణజజ% ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్,సుంకిశాల పరమెశ్,పోలెపాక నరసింహ,దమెర అంజయ్య, %వీ%. ముత్యాలు , జకిడి నర్సిరెడ్డి, కొప్పుల బాల రాజు,పోలపాకయాదయ, బండారు నరసింహ రెడ్డి,బుర్ర శ్రీ శైలం,జినుకలమలేష్,రేఖ మచి, కసరబోయిన మహేష్,%ఖ%.మధు ,%ఎష్ట%.సీను,కాదరి నరేష్,%జీ%.రాజు,%వీ%.గణేష్, వేముల ఎట్టయ్య, ఎర్ర సాయి,మాటురిసాయి,%దీ%.రాజు,జినుకల గడ్డలనరసింహ,%ూ%.మహేష్, వేముల చిన నరసింహ,రెబస్ నరేష్,జోలం సిద్ధయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు




యాదగిరిగుట్ట ఆగస్టు 18 సీకే న్యూస్ :యాదగిరిగుట్టలో పాపన్న కు నివాళులర్పించిన ఎమ్మెల్యే ఐలయ్య బీర్ల పాపన్న సర్యాయి పాపన్న జయంతి సందర్భంగా యాయిగుట్ట పట్టణంలో ని. ఆయన విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి . నివాళువర్పించారు. ఆయన ఆశయాలు సాధించాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుల్లన చంద్రమ్మ దశదినకర్మ కి హాజరైన చంద్రమ్మ దశదినకర్మ కి హాజరైన ప్రముఖులు



సి కే న్యూస్ ప్రతినిధి (సంపత్) ఆగస్ట్ 18: బీజెపి సీనియర్ నాయకులు గుల్లన తిరుమలేష్ మాతృమూర్తి ఇటీవల మరణించగా, ఆదివారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపాలిటీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, కడారి వినోద్ యాదవ్,గంటే పాక జంగయ్య,కుశంగల రాజు,రామచంద్రపూర్ తాజా మాజీ సర్పంచ్ సుంకే లక్ష్మీ కనకయ్య, కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి శ్రీనివాస్ మరియు మీసమల్లయ్య కాకల్లరామచెంద్రము,చెట్కూరి ఆంజనేయులు గుల్లన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబనికి ఆర్థిక సాహాయం అందించిన అయిత పరంజ్యోతి



సీ కే న్యూస్ చేగుంట ఆగష్టు 19 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )చేగుంట మండల్ పట్టణ కేంద్రంలో. సిరుగోజి శివరాజమ్మ మరణించిన విషయం తెలుసుకున్న అయిత పరంజ్యోతి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 3000 రూపాయల నగదు అందజేశారు. అదేవిధంగా మరో 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ.కార్యక్రమంలో అయిత పరంజ్యోతి. సిరిగోజీ నర్సింలు.. సిరిగోజి.సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

# కలకత్తాలో మహిళా డాక్టర్ పై హత్యాచారాన్ని ఖండిస్తున్నాం.

● పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్.



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 18,
కలకత్తాలోఆర్జీ కార్ ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పై అత్యంత పాశవికంగా అత్యాచా రం చేసి కిరాతకంగా హత్య చేయడాన్ని ప్రగతిశీల యువజన సంఘం,భారత కార్మిక సంఘాల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తున్న ట్టు పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ అన్నారు.నిన్న జార?ండ్ లో నర్సుపై అత్యాచా రం చేసి హత్యచేయడం,మరునా డు జూనియర్ డాక్టర్ పై జరిగిన అమానుషదాడులకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆయన అన్నారు.

టేకులపల్లి మండల కేంద్రంలో నోముల భానుచందర్ అధ్యక్ష తన జరిగిన పివైఎల్,ఐఫ్ టి యు,ఏఐకే ఎమ్.ఎస్ ప్రజాసం ఘాల ముఖ్య కార్యకర్తల సమా వేశంలో పాల్గొని రమేష్ మాట్లాడారు.

కలకత్తాలో జూనియర్ డాక్టర్ హత్యలో భాగస్వాములు, జార?ండ్ లో నర్సుని కిడ్నాప్ హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

మహిళలకు రక్షణ లేని పరిస్థితి దేశంలో అమలు జరుగుతుండగా ప్రధాని మోడీ బేటి బచావో,బేటి పడావో అంటూ ప్రగల్భాలు పలకడం అత్యంత హాస్యాస్పద మైన విషయమని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల బానుచందర్,జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ రావు,ఐఎఫ్ టియు జిల్లా నాయకులు కొండప ల్లి శ్రీనివాస్, మెస్సు గోపాల్, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి భూక్య హర్ష్య ,కిన్నెర రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుంది.

● రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సీ ఎమ్ ఎస్ చైర్మన్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగష్టు 18,
అమ్మదయ ఉంటే అంతా శుభమే జరుగుతుందని డి సీ ఎమ్ ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.


కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని బంగ్లోస్ ఏరియాలోని పోచమ్మతల్లి దేవాలయంలో ఆదివారం శ్రావణ మాసపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ధర్మకర్త పల్లా రాజనర్సు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు లేపాక్షి హెూటల్ నుండి మొదలై లక్ష్మీదేవిపల్లి అమ్మవారి దేవాలయం వరకుని సాగింది. వివిధ రకాల వేషధారణలతో ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు బోనాలతో పూజలు చేసారు.

ఈ ఊరేగింపులో కొత్వాల పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మ వారిని ఎంతో నిష్ఠతో కొలిస్తే లోకానికి అంతా మేలు జరుగుతుందన్నారు. అమ్మకు సేవచేసే భాగ్యం, అదృష్టం పూర్వజన్మ సుకృతమని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోందం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పులి సత్య నారాయణ, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, చిన్న పండు, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలల్లో ప్రవేశాలు

సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆధ్వర్యంలోని, టీ.జీ. టీ. డబ్ల్యూ, యు. ఆర్. జె .సి. ( జి)(నూగూరు వెంకటాపురం) వాజేడు, నందు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు అర్హత గల గిరిజన బాలికలు ధరఖాస్తులు చేసు కోవాలని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్రమ్మ మీడియా కు విడుదల చేసిన ప్రకటనలో కోరారు.




ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు ఎం.పీ.సీ.బైపీసీ.ఆరో తరగతి ఏడో తరగతి వంతున స్పాట్ అడ్మిషన్స్ ను ఆగస్టు 19 తారీకు వరకు జరుగునున్నాయి. ఆసక్తి గల విద్యార్థులు వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాఠశాలకు విద్యార్థులు హాజరుకావాలని కోరారు. ఈ సువర్ణ అవకాశం అన్ని కులాల వారిరు. సద్వినియోగపర్చుకోగలరు. ఆసక్తి గలవారు 7989395705,9182752520, నెంబర్లకు సంప్రదించగలరని ప్రిన్సి పాల్ కోరారు.

# వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా జే.డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో సంఘీభావ ర్యాలీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,కలకత్తాలో వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా భద్రాచలం పట్టణంలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చారు గుల్ల శ్రీనివాస్ పాల్గొని వైద్య విద్యార్థిని మృతి క సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధినేత కంభంపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తేవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అనే మాటకు అర్థం తెలిపే ప్రాణాలు కాపాడే దేవుళ్ళ ను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరం అని, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా చట్టాలను రూపొందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జీడీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సీ సభ్యులు




కడాలి నాగరాజు,యూసఫ్ మీయా, వేమూరి పవన్ రామోజు రాముడు ,భీమవరపు వెంకటరెడ్డి, ఎస్ కే టి గ్రూప్ రాము, కొండిశెట్టి సత్యనారాయణ, పి ,వాసు, చారు గుల్ల పండు, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, కే శ్రీనివాస్, ఉడతా రమేష్, చెంచు సుబ్బారావు, చారు గుల్ల దుర్గాప్రసాద్ , భద్రాద్రి మహిళా సమితి సీతా మహాలక్ష్మి, పద్మ, ముంతాజ్, జ్యోతి, మల్లిక , జానకి, ప్రభమని, మీడియా మిత్రులు పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



యాదాద్రి యాదగిరిగుట్ట సి కె న్యూస్ ఆగస్టు 18
:యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షే త్రంలో వైభవంగా నిత్య సత్యనారాయణ స్వామి వ్రతాలు నర్వ హిస్తు న్నారు. కొండ కింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఆదివారం ఆధిక సంఖ్యలో వ్రతాన్ని ఆచరించి. స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించు కున్నా రు. ఆలయ ఆధికారులు భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు కలవకుండా తగిని ఏర్పాట్లు చే శారు. ఈరోజ వ్రతాల ద్వారా రు. 2. 14.400 ఆదాయం వచ్చింది.

# విశ్వకర్మ సంక్షేమ సంఘ భవనము మరియు ధ్యాన మందిర ప్రారంభోత్సవం

సి కే న్యూస్, గంజి వాసుదేవ్, హైదరాబాద్ : నాగారం మునిసిపల్ పరిధిలో గల రాంపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణుల విశ్వకర్మ సంక్షేమ సంఘ భవనము మరియు విశ్వకర్మ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ / విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీ డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆచార్య హాజరయ్యారు. మరియు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి గట్టోజు రాము చారి, కోశాధికారి నూకలమర్రి రాజేందర్ చారి మరియు



కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**పాపన్న గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు**
**బీసీ సెల్, గౌడ సంఘం అధ్యక్షులు**
**వల్లపు దాస్ మహేష్ గౌడ్**

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 18:బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను ఆదివారం మఠంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా .పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షులు వల్లపుదాస్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.బహుజన వీరుడి పోరాట స్మృతులను గుర్తు చేస్తూ బహుజనుల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనీ సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు పాపన్న అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు.హక్కుల కోసం పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కార్యక్రమంలో కాసాని యల్లయ్య గౌడ్ వల్లపుదాస్ హనుమంత్ గౌడ్ తాందార్ పల్లి వెంకన్న గౌడ్ నరసయ్య గౌడ్ వల్లపు దాస్ సతీష్ గౌడ్ జోష్ గౌడ్ రవి గౌడ్ గణేష్ గౌడ్ గుండు బాలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం. బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పోతబత్తిని శ్రీనివాస్ అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు కొమ్ము సైదులు భగత్ సింగ్ అధ్యక్షులు ఎర్రమళ్ళ హుస్సేన్,పలువురు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో పాల్గొన్న చందేపల్లి గౌడ సంఘం నాయకులు





సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 18:సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గుండాల మండల కేంద్రంలో పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన చందేపల్లి గౌడ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో చందేపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గుళ్లపల్లి శ్రీశైలం, మాజీ అధ్యక్షులు సుదగాని ఆంజనేయులు, మాజీ ఉపాధ్యక్షుడు కళ్లెం యాదగిరి, గౌడ సంఘం నాయకులు కళ్లెం శ్రీనివాస్, బొల్లెపల్లి ఐలయ్య, కళ్లెం వెంకటేష్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపే ధ్యేయం



పెబ్బేరు ఆగస్టు18 (సి కే న్యూస్)కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్నికలు కొనసాగుతున్నాయి ఎన్నికల్లో పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న రాజేష్ ను భారీ మెజారిటీతో గెలిపే ద్యేయంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పట్టుదలతో రోజువారి కార్యక్రమాలతో ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రాములు యాదవ్,బెర్కి అంజి, మండల ఎస్సి సెల్ నాయకులు దారపోగు వెంకటేష్,నరేష్,రమేష్ యువ నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పట్టుదలతో పని చేస్తున్నారు రాజేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రంగాపురం గ్రామంలో ముమ్మర ప్రచారాలతో విన్నవిస్తున్నారు.

# శ్రీలీలని నటిగా గుర్తించడం లేదా?



శ్రీలీల మూడేళ్ల కెరీర్ లోనే ఏనిమిది తొమ్మిది సినిమాలు చేసేసింది. –పెళ్లి సందడి– అనే చిన్న సినిమాతో పరిచయమైన అమ్మడు ఇన్ని సినిమాలు చేయడం అంటే ఆషామాషీ కాదు. మరి వీటిలో శ్రీలీలకి గ్రేట్ పెర్ఫార్మర్ గా పేరు తెచ్చిన సినిమా ఏదైనా ఉందా? అంటే చెప్పడం కష్టం. అలా అనడం కంటే శ్రీలీల గొప్ప డాన్సర్ గా సక్సెస్ అయింది అనడంలో మాత్రం ఎలాంటి సందహం లేదు. డాన్సు విషయంలో అమ్మడి ఎనర్జీని మాత్రం ఏ హీరో కూడా మ్యాచ్ చేయలేడు అనడంలో డౌట్ లేదు. హీరోలందరీ తాట ఊడిపోయేలా డాన్స్ చేస్తుందని మహేష్ పొగిడేసాడు. ఆ విషయంలో శ్రీలీలకు పోటీగా సాయి పల్లవిని మాత్రమే చెప్పాలి. ప్రస్తుతం అమ్మడి చేతిలో –ఉస్తాద్ భగత్ సింగ్– తో పాటు విజయ్ దేరకొండ సినిమా ఒకటి చేతిలో ఉంది. ఈ రెండు తప్ప కొత్త సినిమాలకు సైన్ చేయలేదు. దీంతో శ్రీలీల ఎందుకు వెనుకబడుతోంది? అన్న వాదన తెరపైకి వస్తోన్న నేపథ్యంలో శ్రీలీల యాక్టింగ్స్ స్కిల్స్ గురించి చర్చకొస్తుంది. ఇటీవలే – పుష్ప–2– లో ఐటమ్ సాంగ్ కోసం అమ్మడిని అప్రోచ్ అయితే రిజెక్ట్ చేసిందనే ప్రచారం సాగింది. పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ వస్తే రిజెక్ట్ చేయడం వెనుక కారణం ఏంటి? అని ఆరాతీయగా తాను ఫోకస్ అవ్వాలనుకుం టుంది నటిగా తప్ప ఐటం భామగా కాదనే విషయంలో వెలుగులోకి వస్తోంది. ఆ కారణంగా తోనే భారీగా తాను ఊహించనంత పారితోషికం ఇస్తానన్న కమిట్ అవ్వలేదు అన్న కారణం వైలర్ అవుతోంది. అలాగే మరో భారీ ఆఫర్ కూడా తిరస్కరించిందనే ప్రచారం సాగింది. ఇంకా కొత్త సినిమాల విషయంలో తన పాత్రకు సంబం ధించి ఆచితూ చి అడుగులు వేస్తుందని వినిపిస్తుంది. అయి తే శ్రీలీలలో ఈ మార్పు వెనుక బలమైన కారణమే ఉందనిపి స్తుంది. ఇండస్ట్రీ ఆమెని నటిగా గుర్తించకపోవ డంతోనే పాత్రల విషయం లో ఆచితూచి అడుగులు వేస్తుందని...ఐటం పాటల్ని రిజెక్ట్ చేయడానికి కారణం కూడా అదే అంటున్నారు.

## సోఫీ యొక్క ఫ్యాషన్ 'గ్లామ్ అండ్ గ్లో' మూమెంట్స్



## లక్ష్మి మంచు లెమన్ ఎల్లో గ్లామర్



# పూరి మార్పుకి అవకాశం ఉందా? లేదా?



పూరి జగన్నాధ్ దర్శకత్వం వహించిన 'డబుల్ ఇస్మార్ట్' పై టాక్ ఎలా ఉందో చెప్పాల్సిన పనిలేదు. ఇస్మార్ట్ శంకర్ నే మళ్లీ తిప్పి తీసినట్లు ఉందని పీడ్ బ్యాక్ వచ్చేసింది. దీంతో పూరి మారాలి అంటూ విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి. ఒకప్పుడు పూరి ఏమైయ్యాడు? ఇతను పాత పూరి కాదు..కొత్త పూరి అంటూ విమర్శకులు ఎక్కు పెడుతున్నారు. మాకు పాత పూరి కావాలని అభిమానుల నుంచి స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ వరకూ అంతా ఇస్మార్ట్ శంకర్ రిలీజ్ కి ముందు కొరుకున్నారు. అందుకు తగ్గట్టే పూరి కూడా ఈ సినిమాని మూడు నెలల్లో చుట్టకుండా చాలా సమయం తీసుకునే చేసాడు. హిట్ అనివార్యమైన సందర్భం కావడంతో ఇకపై కొత్త పూరిని చూస్తారని పూరి సైతం ఒకానొక సందర్భంలో ధీమా వ్యక్తం చేసాడు. దీంతో ఎదురైన వైఫల్యాలు....పరాభవాలు చూసి పూరి కూడా డబుల్ ఇస్మార్ట్ కి కసిగానే చేసాడని అంతా భావించారు. కానీ ఆ అంచనాలు తప్పు అయినట్లే కనిపిస్తుంది. సినిమాకొచ్చిన రివ్యూలు గానీ..ఫీడ్ బ్యాక్ గానీ చూస్తే సంగతేంటి? అన్నది అర్దం అవుతుంది. ఇదంతా తాజా గతం.మరి ఇకపైనైనా పూరిలో మార్పు వస్తుందా? అందుకు అవకాశం ఉందా? అంటే ఓసారి వెనక్కి వెళ్లాల్సిందే. 'టెంపర్' తర్వాత పూరికి సరైన హిట్ పడలేదు. ఆ కథ కూడా పూరి సొంతది కాదు. వక్కంతం వంశీతో కలిసి పనిచేయడంతో ఆ హిట్ దక్కింది. ఇంకా చెప్పాలంటే పూరి 'బిజినెస్ మెన్' తర్వాత సరైన హిట్ ఒకటీ లేదనే చెప్పాలి.'దేవుడు చేసిన మనుషులు', 'కెమెరా మెన్ గంగతో రాంబాబు' ,' ఇద్దరమ్మాయిలతో', 'హార్ట్ ఎటాక్' ఇవేవి పూరి మార్క్ విజయాలు కాదు. ఒకటి రెండు యావరేజ్ తప్ప మిగిలినవి చతికిల పడ్డ సినిమాలే. 'టెంపర్' తర్వాత చేసిన 'లోఫర్', 'ఇజం',' రోగ్', 'పైసా వసూల్', 'మెహబూబా' చిత్రాలేవి సరిగ్గా ఆడలేదు. 'ఇస్మార్ట్ శంకర్' తో ఫాంలోకి వచ్చినా? 'లైగర్' సహా తాజా సినిమా పరిస్థితి తెలిసిందే. అయితే ఈ కథలేవి కొత్తవి కాదు. పూరి పాత ఆలోచనల్నే ఆవిష్కరించే ప్రయత్నమే జరిగింది. మరి వాటి ఫలితాలు ఆధారంగా చేసుకుని చూస్తే పూరి పూర్తిగా స్టోరీల పరంగా ట్రెండ్ మార్చాల్సిందే. పూరిదంతా ఓల్డ్ ట్రెండ్ అన్నది ప్రధానంగా వినిపిస్తోన్న విమర్శ.